క్లుప్తంగా

వైఎస్సార్‌సీపీతోనే సంక్షేమం



సోంపేట: ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న పిరియా విజయ

సోంపేట: వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వంతోనే రాష్ట్ర సంక్షేమం సాధ్యమని ఇచ్ఛాపురం నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ అభ్యర్థి పిరియా విజయ అన్నారు.సోంపేట పట్టణంలో ఆదివారం ఉదయం నుంచి రాత్రి వరకు ఎంపీపీ నిమ్మన దాస్, జెడ్పీటీసీ తడక యశోదతో కలిసి ఇంటింటా ప్రచారాన్ని నిర్వహించారు. పార్టీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. సర్పంచ్‌లు నగిరి ప్రభావతి, తడక జోగారావు, మండల కమిటీ అధ్యక్షుడు శిలగాన భాస్కరరావు, ఏఎంసీ చైర్మన్ బతకల మోహనరావు, జేసీఎస్ అధ్యక్షులు బుద్దాన శ్రీకృష్ణ పాల్గొన్నారు.

ర్యాలీని విజయవంతం చేయండి

నందిగాం: వైఎస్సార్‌సీపీ ఆధ్వర్యంలో సోమవారం సాయంత్రం మండలంలోరి పెంటూరు నుంచి నందిగాం వరకు నిర్వహించనున్న భారీ ర్యాలీని, అనంతరం జరిగే బహిరంగ సభను విజయవంతం చేయాలని ఎంపీపీ నడుపూరు శ్రీరామమూర్తి కోరారు. ఈ కార్యక్రమాల్లో శ్రీకాకుళం ఎంపీ అభ్యర్థి పేరాడ తిలక్, టెక్కలి ఎమ్మెల్యే అభ్యర్థి దువ్వాడ శ్రీనివాస్ పాల్గొంటారన్నారు.

అగ్నిమాపక వారోత్సవాలు ప్రారంభం



అమరుల చిత్రపటాలకు నివాళులర్పిస్తున్న అగ్నిమాపక సిబ్బంది

కాశీబుగ్గ: అగ్నిమాపక వారోత్సవాలు కాశీబుగ్గ అగ్నిమాపక కేంద్రంలో ఆదివారం నుంచి ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా 1944 ఏప్రిల్ 14వ తేదీన ముంబాయి డాక్ యార్డ్‌లో సంభవించిన అగ్ని ప్రమాదాన్ని నివారించే క్రమంలో ప్రాణాలు కోల్పోయిన వారికి సిబ్బంది నివాళులర్పించారు. అగ్నిమాపక కేంద్రాధికారి బి.సోమేశ్వరరావు, సిబ్బంది ఎం.రమేష్‌నాయుడు, కె.యుగంధర్, పి.శ్రీనివాసరావు, డి.ప్రేమ్‌కుమార్, టి.జనార్దరావు పాల్గొన్నారు. అనంతరం అగ్నిప్రమాదాలు సంభవించకుండా తీసుకోవాల్సిన చర్యలపై అవగాహన కల్పించారు.

టీడీపీ సమావేశంలో రేషన్‌డీలర్!



సమావేశంలో పాల్గొన్న రేషన్ డీలర్ ఉదయశంకర్

కాశీబుగ్గ: టీడీపీ నాయకుల సమావేశంలో రేషన్ డీలర్ నేరుగా పాల్గొన్నారు. పలాస–కాశీబుగ్గ మున్సిపాలిటీ పరిధిలో ఉన్నటువంటి కేటీరోడ్డు ఎస్ఎంసీ ఫంక్షన్ హాల్‌లో ఆదివారం టీడీపీ సానుభూతిపరులు, వైశ్య సంఘ నాయకులు, పెద్దలతో ఆ పార్టీ పలాస నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి గౌతు శిరీష సమావేశం నిర్వహించగా.. కాశీబుగ్గకు చెందిన రేషన్ డీలర్ పెంట ఉదయశంకర్ ఇందులో పాల్గొన్నారు.

మాకన్నపల్లిలో ఉచిత వైద్య శిబిరం

పలాస: మాకన్నపల్లి గ్రామంలో ఆదివారం ఉచిత వైద్యశిబిరాన్ని నిర్వహించారు. కాశీబుగ్గకు చెందిన సాయిరాజ్ ఆస్పత్రి వైద్యులు లక్ష్మీప్రసన్న, వైద్య సిబ్బంది వైద్య సేవలు అందించారు. 120 మందికి వైద్య పరీక్షలు చేసి మందులు అందజేశారు. కార్యక్రమంలో యువీవీ అధ్యక్షుడు ఇసాకోటి జోగారావు, కుత్తుం ప్రకాశరావు, వినోద్, సుధాకర్ ఉన్నారు.

కంచమ్మతల్లికి పూజలు



పూజలందుకున్న అమ్మవారు

కంచిలి: కంచిలిలోని కంచమ్మతల్లి అమ్మవారి ఆలయంలో మేష సంక్రమాణం పూజలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఉదయం నుంచి పెద్ద ఎత్తున భక్తులు ఆలయానికి తరలి వచ్చి పానకాలు, పసుపునీళ్లతో తల్లిని అభిషేకించారు.

వైభవంగా మేషసంక్రమణం పూజలు

కవిటి: ఉద్దానం ప్రజల ఆరాధ్యదైవం కవిటిలో వెలసిన చింతామణి అమ్మవారి ఆలయం, కుసుంపురం సింధుపురాణి అమ్మవారి ఆలయాలతో పాటు మండలంలోని పలు ఆలయాల్లో మేషసంక్రమణం పూజలు వైభవంగా జరిగాయి. కవిటిలో ఉషోదయసంఘం ఆధ్వర్యంలో మొగిలిపురి శీతారం దంపతులచే ప్రధాన పూజలో భాగంగా పూర్ణకలశంతో మహిళలు శోభాయాత్ర నిర్వహించారు. అనంతరం లలితా సహస్రనామసహిత సామూహిక కుంకుమార్చనలు కవిటి, కుసుంపురం గ్రామాల్లో భారీసంఖ్యలో మహిళలతో నిర్వహించారు. కవిటి చింతామణి అమ్మవారి ఆలయంలో అమ్మవారిని వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి పిరియా విజయ దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు.

ఆదర్శప్రాయుడు అంబేడ్కర్

నేటి తరానికి రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ ఆదర్శప్రాయుడని వక్తలు కొనియాడారు. ఆయన చూపిన బాటలో నడవాలని సూచించారు. అంబేడ్కర్ జయంతిని ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు, కళాశాలల్లో, స్వచ్ఛంద సంస్థలు ఆదివారం నిర్వహించాయి. ఈ సందర్భంగా ఆయన విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అణగారినవర్గాల అభివృద్ధికి అంబేడ్కర్ చేసిన కృషి వెలకట్టలేనిదన్నారు. టెక్కలిలో జరిగిన కార్యక్రమంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిపై దాడికి నిరసనంగా దువ్వాడ శ్రీనివాస్‌తో పాటు నాయకులంతా నల్ల బ్యాడ్జీలు ధరించి నివాళులు అర్పించారు.



ఇచ్ఛాపురం: అంబేడ్కర్‌కు నివాళులర్పిస్తున్న దళితహక్కుల పోరాటసమితి నాయకులు



సోంపేట: అంబేడ్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న ఇచ్ఛాపురం నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ అభ్యర్థి పిరియా విజయ



టెక్కలి: పరశురాంపురంలో అంబేడ్కర్ విగ్రహానికి నివాళులు అర్పిస్తున్న గ్రామస్తులు



నందిగాంలో అంబేడ్కర్ విగ్రహానికి నివాళులు అర్పిస్తున్న నాయకులు.



కోటబొమ్మాళి: మండల పరిషత్ వద్ద రాజ్యాంగ నిర్మాతకు నివాలర్పిస్తున్న నాయకులు



సంతబొమ్మాళి అంబేడ్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న ఎంపీపీ రాజేశ్వరి



ఇచ్ఛాపురం రూరల్: కె.శాసనాంలో పాఠశాలలో అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాలలు వేస్తున్న ఉపాధ్యాయులు



కవిటి: నెలవంకలో అంబేడ్కర్ విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న దళిత సంఘాల నాయకులు



కాశీబుగ్గ: మందస మండలం మూలిపాడులో నివాళులర్పిస్తున్న గ్రామస్తులు



ఇచ్ఛాపురం రూరల్: ఎం.తోటూరు ప్రాథమిక పాఠశాలలో అంబేడ్కర్‌కు చిన్నారుల నివాళులు



కంచిలి: డి.జి.పురం పాఠశాల ఆవరణలో అంబేడ్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న జైభీమ్ సేన వ్యవస్థాపక అధ్యక్షుడు నగిరి మోహనరావు



కాశీబుగ్గ: 28వార్డు ఉదయపురంలో అంబేడ్కర్ ఆవిష్కరణలో బాబూ జగజ్జీవన్‌రామ్ సంఘం సభ్యులు



టెక్కలి: నల్లబ్యాడ్జీలతో అంబేడ్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్సీ దువ్వాడ, వైఎస్సార్‌సీపీ మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు చింతాడ మంజు తదితరులు



కాశీబుగ్గ బస్టాండ్ వద్ద నివాళులర్పిస్తున్న దళిత హక్కుల సంఘం సభ్యులు



కవిటి:కొత్తపాలెం కేజీబీవీలో అంబేడ్కర్ జయంతి వేడుకలు

వైఎస్సార్‌సీపీలో పలువురి చేరిక



పార్టీలో చేరిన వారికి కండువా వేస్తున్న నాయకులు

నందిగాం: మండలంలోని హరిదాసుపురం గ్రామానికి పలువురు తెలుగుదేశం కార్యకర్తలు ఆ పార్టీని వీడి వైఎస్సార్‌సీపీలో చేరారు. స్థానిక సర్పంచ్ కణితి ధనలక్ష్మి, నాయకులు నారాయణమూర్తి, కణితి రామచంద్రుడు తదితరులు గ్రామంలో ఎన్నికల ప్రచారం ఆదివారం చేపట్టారు. జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి అయ్యాక చేసిన మేలును గుర్తించి మరోసారి ఆయనకు అండగా నిలవాలని కోరారు. టెక్కలి ఎమ్మెల్యేగా దువ్వాడ శ్రీనివాస్, శ్రీకాకుళం ఎంపీగా పేరాడ తిలక్‌ను ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా టీడీపీ కార్యకర్తలు సీమల రాములమ్మ, ఇసంపల్లి భూపతి, ఇసంపల్లి లత తదితరులు వైఎస్సార్‌సీపీలో చేరగా.. వారికి నారాయణమూర్తి కండువాలు కప్పి ఆహ్వానించారు. కార్యక్రమంలో కణితి కేశవరావు, కాంత్రి కుమార్, గోవిందరావు, ఉప్పాడ వెంకటరావు, తలగాన వాసు, పొందర గంగాధర్, అక్కురు కుమారస్వామి, నందిగాం విజయశంకర్, మోహన్ కుమార్ ఉన్నారు.

సీఎం జగన్‌పై దాడికి నిరసన



నిరసన తెలియజేస్తున్న నాయకులు

ఇచ్ఛాపురం: ప్రజల నుంచి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌కు వస్తున్న ఆదరణ చూసి ఓర్వలేక అతనిపై దాడులకు తెగబడుతున్నారని ఎమ్మెల్సీ నర్తు రామారావు అన్నారు. జగన్‌పై దాడిని ఖండిస్తూ ఇచ్ఛాపురం పట్టణంలోని బస్టాండ్ కూడలిలో ఆదివారం సాయంత్రం డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విగ్రహం వద్ద నల్లబ్యాడ్జీలతో నిరసన తెలియజేశారు. కార్యక్రమంలో పాల్గొన్న నేతలు జగన్‌పై దాడిని ముక్తకంఠంతో ఖండించారు. మున్సిపల్ చైర్‌పర్సన్ పిలక రాజలక్ష్మి, మాజీ ఎమ్మెల్యేలు పిరియా సాయిరాజ్, నరేష్ కుమార్ అగర్వాలా, సీడాప్ చైర్మన్ శ్యామ్‌ప్రసాద్ రెడ్డి, రెడ్డిక కార్పొరేషన్ చైర్మన్ దుక్క లోకేశ్వరరావు, వైస్ చైర్‌పర్సన్ లాబాల స్వర్ణమణి, జెడ్పీటీసీ సభ్యురాలు ఉప్పాడ నారాయణమ్మ, పీఏసీఎస్ చైర్మన్ నర్తు నరేంద్ర, ఏఎంసీ చైర్మన్ బాబూరావు, క్రిస్టియన్ మైనారిటీ జిల్లా అధ్యక్షుడు ప్రత్తి అన్వేష్ తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ ప్రభుత్వాన్ని గెలిపిద్దాం

● ఎన్నికల ప్రచారంలో వైఎస్సార్‌సీపీ నాయకులు



ఇచ్ఛాపురం: ఎన్నికల ప్రచారంలో పిరియా సాయిరాజ్ తదితరులు

కవిటి: రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించిన వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని రానున్న ఎన్నికల్లో మరోసారి గెలిపిద్దామని నాయకులు కోరారు. వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ కడియాల ప్రకాష్, జేసీఎస్ కన్వీనర్ జల్లు యుగంధర్‌లతో కలిసి నాయకులు సహలాలపుట్టుగ, నెలవంక పంచాయతీల్లో ఆదివారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఎమ్మెల్యేగా పిరియా విజయ, ఎంపీగా పేరాడ తిలక్‌లను ఫ్యాన్ గుర్తుపై ఓటువేసి గెలిపించాలని కోరారు. నాయకులు దేవరాజుసాహు, వై.నీలయ్య, డి.కృష్ణారెడ్డి, పీఎం తిలక్ ఉన్నను.

ఇచ్ఛాపురం: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమైంది మాజీ ఎమ్మెల్యే పిరియా సాయిరాజ్ అన్నారు. పురపాలకసంఘం పరిధి పురుషోత్తపురం గ్రామ ఒకటో వార్డులో ఎన్నికల ప్రచారం చేసి పార్టీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. మున్సిపల్ చైర్‌పర్సన్ పిలక రాజలక్ష్మి, రెడ్డిక కార్పొరేషన్ చైర్మన్ దుక్క లోకేశ్వరరావు, పట్టణ పార్టీ అధ్యక్షుడు ప్రకాశరావుపట్నాయక్, జేసీఎస్ కన్వీనర్ సాలిన డిల్లీ తదితరులున్నారు.

నందిగాం: రానున్న సార్వత్రిక ఎన్నికల్లో సీఎం జగన్‌కు అండగా నిలవాలని వైఎస్సార్‌సీపీ శ్రీకాకుళం ఎంపీ అభ్యర్థి తమ్ముడు రమేష్ కోరారు. మండలంలోని పలు గ్రామాల్లో నాయకులను ఆయన కలిసి పార్టీకి అండగా నిలవాలని కోరారు. జెడ్పీటీసీ మాజీ సభ్యుడు మాదిన గోపాలక్రిష్ణ, మండల పార్టీ అధ్యక్షుడు తమిరె ఫాల్గుణరావు, దిమిలాడ సొసైటీ అధ్యక్షుడు బాలక మదు, కోరాని రామారావు,మళ్ళ సీతారాం,జీరు లక్ష్మణరెడ్డి,బొంగి మోహనరావు తదితర నాయకులను కలిశారు.

కంచిలి: మకరాంపురం పంచాయతీ పరిధిలోని గ్రామాల్లో ఎంపీపీ పైల దేవదాస్‌రెడ్డి, జెడ్పీటీసీ సభ్యురాలు ఇప్పిలి లోలాక్షి తదితరులు ఎన్నికల ప్రచారం చేశారు. పార్టీ అభ్యర్థులను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. జెడ్పీటీసీ సభ్యురాలు ఇప్పిలి లోలాక్షి, నాయకుడు క్రిష్ణారావు, స్థానిక ఎంపీటీసీ సభ్యురాలు ఎలుసూరి బాబావతి, సర్పంచ్‌లు యారడి ఆనందరావు, గణప సింహాచలం పాల్గొన్నారు.

సంతబొమ్మాళి: ఫ్యాన్ గుర్తుపై ఓటువేసి అఖండ మెజార్టీతో గెలిపించాలని ఎమ్మెల్సీ నియోజకవర్గం ఇన్‌చారిజ దువ్వాడ శ్రీనివాస్ అన్నారు. వడ్డివాడ, కాకరపల్లి పంచాయతీల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఎమ్మెల్యేగా తనను, ఎంపీగా పేరాడ తిలక్‌ను గెలిపించాలని కోరారు. జెడ్పీటీసీ సభ్యుడు పాల వసంతరెడ్డి, ఎంపీపీ మేరుగు రాజేశ్వరి, పీఏసీఎస్ అధ్యక్షుడు కెల్లి జగన్నాయకులు, మండల పార్టీ అధ్యక్షుడు కోత సతీష్ పాల్గొన్నారు.



కంచిలి: మకరాంపురంలో ప్రచారం చేస్తున్న నాయకులు



కవిటి: సహలాలపుట్టుగలో ఎన్నికల ప్రచారంలో కడియాల ప్రకాష్ తదితరులు



నందిగాం: మండల పార్టీ అధ్యక్షుడు ఫాల్గుణరావుకు జగన్ చిత్రపటం అందజేస్తున్న పేరాడ రమేష్



సంతబొమ్మాళి: ఓటు వేయాలని కోరుతున్న దువ్వాడ శ్రీనివాస్

సైకిల్‌ను మడతపెట్టాలి

● మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు



కాశీబుగ్గ: ప్రజలకు అభివాదం చేస్తున్న సీదిరి అప్పలరాజు

కాశీబుగ్గ: మరో ఇరవై రోజుల్లో ఈవీఎంలలో ఫ్యాన్ గుర్తుపై ఓటువేసి సైకిల్‌ను మడతపెట్టాలని పలాస నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ అభ్యర్థి డాక్టర్ సీదిరి అప్పలరాజు అన్నారు. పలాస–కాశీబుగ్గ మున్సిపాలిటీలోని 24, 31, 01, 02 వార్డుల్లో ఆదివారం జరిగిన ఎన్నికల ప్రచారంలో మాట్లాడారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిపై దాడి అత్యంత హేయమైన, సిగ్గుమాలిన చర్య అన్నారు. జగన్‌కు ప్రజల్లో ఉన్న పేరు ప్రఖ్యాతలు చూసి ఓర్వలేక చంద్రబాబు భౌతికంగా దాడులు చేయిస్తున్నారని అన్నారు. రానున్న ఎన్నికల్లో పలాస నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధిని చూసి ఎమ్మెల్యేగా తనను, ఎంపీగా పేరాడ తిలక్‌ను గెలిపించాలని కోరారు. మున్సిపల్ చైర్మన్ బల్ల గిరిబాబు, సీనియర్ నాయకులు హనుమంతు వెంకటరావుదొర, జిల్లా షీప్ అండ్ గోట్ చైర్మన్ రాపాక చిన్నారావుయాదవ్, మున్సిపల్ వైస్ చైర్మన్ మీసాల సురేష్‌బాబు, కౌన్సిలర్ జోగి సతీష్, దున్న నిర్మల, బడగల సుజాత ఉన్నారు.

సీఎం జగన్‌పై దాడి హేయమైన చర్య

ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిపై దాడిని అన్నివర్గాలువారు ముక్తకంఠంతో ఖండించారు. దాడి హేయమైన చర్యని.. బాధ్యులను పట్టుకొని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.

జగన్‌పై దాడికి చంద్రబాబు, పవన్ బాధ్యులు



సీఎం జగన్‌మోహన్‌రెడ్డిపై జరిగిన దాడికి ప్రతిపక్ష నేత చంద్రబాబు, జనసేన నాయకుడ పవన్‌కల్యాణ్‌లను బాధ్యులుగా చేయాలి. జగన్‌కు ప్రజల నుంచి వస్తున్న ఆదరణను చంద్రబాబు తట్టుకోలేకపోతున్నారు. రాజ్యాంగాన్ని విస్మరించే విధంగా జగన్‌పై దాడి చేయడం దుర్మార్గపు చర్య. ఇటువంటి కుట్రపూరిత చర్యల్లో పక్కాగా చంద్రబాబు డైరెక్షన్ ఉంది. ప్రతిపక్షాలు సత్తా ఉంటే ఈ ఎన్నికల్లో ప్రజా తీర్పును అనుసరించాలి. అంతే తప్పా ఇలా దాడులు చేయడం నీచమైన సంస్కృతి. ఈ దాడి సంఘటనపై తక్షణమే పూర్తిస్థాయిలో దర్యాప్తు నిర్వహించి దోషులను శిక్షించాలి.

–దువ్వాడ వాణి,
జెడ్పీటీసీ సభ్యురాలు, టెక్కలి

ఓటమి భయంతో దాడులు



త్వరలో జరుగనున్న ఎన్నికల్లో టీడీపీ, జనసేనతో పాటు కూటమి పార్టీలన్నీ ఓటమికి గురవుతాయనే ముందస్తుగా సంకేతాలు వస్తున్నాయి. దీంతో సీఎం జగన్‌పై దాడి చేశారు. రాజకీయంగా ఎదుర్కోలేక ఇటువంటి దాడులకు పాల్పడుతున్నారు. ఐదేళ్ల పాలనలో జగన్ ప్రజల్లో మంచిస్థానం సంపాదించారు. దీన్ని ప్రతిపక్షాలు తట్టుకోలేకపోతున్నాయి.

–చింతాడ మంజు, వైఎస్సార్‌సీపీ మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు

ఓటమి భయంతోనే..



ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డిపై జరిగిన దాడి హేయమైన చర్య. రోజురోజుకూ జగన్‌కు పెరుగుతున్న ప్రజాదారణ చూసి ప్రతిపక్ష నాయకులు ఓర్వలేక ఓటమి భయంతో కిరాతకమైన చర్యలకు పాల్పడ్డారు. కూటమి కుట్రలను ప్రజలంతా వివేకంతో గమనిస్తున్నారు. కూటమి త్వరలోనే భారీ మూల్యం చెల్లించుకుంటుంది.

–ఉప్పరపల్లి నీలవేణి,
ఎంపీపీ, వజ్రపుకొత్తూరు

ప్రజాదరణను ఓర్వలేకే దాడి



సీఎం జగన్‌కు వస్తున్న ప్రజాదరణ ఓర్వలేకే టీడీపీ, జనసేన నాయకులు దాడులకు తెగబడుతున్నారు. జగన్‌పై దాడిని రాష్ట్ర ప్రజలు ముక్తకంఠంతో ఖండిస్తున్నారు. జగన్‌పై దాడిని ప్రజలు క్షుణ్ణంగా గమనిస్తున్నారు. మే 13వ తేదీన జరగనున్న ఓటు అనే ఆయుధంతో టీడీపీకి జనం బుద్ధి చెప్పడం ఖాయం

–నూక సత్యరాజు,
వైఎస్సార్‌సీపీ కోటబొమ్మాళి మండల కన్వీనర్

భౌతికదాడులు దుర్మార్గపు చర్య



ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డిని ప్రత్యక్షంగా ప్రజాక్షేత్రంలో ఎదుర్కోలేక ఆయనపై భౌతికదాడికి దిగడం అత్యంత దుర్మార్గపుచర్య. ఈ తరహాదాడులకు పాల్పడేలా చేసిన, సంఘవిద్రోహశక్తుల్ని ప్రోత్సాహిస్తున్న వారిని ప్రజలు నిశితంగా గమనిస్తున్నారు. రానున్న ఎన్నికల్లో తమ ఓటుద్వారా తగిన బుద్ధిచెబుతారు.

– పిరియా విజయ,
ఇచ్ఛాపురం వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి

పిరికిపందల చర్య



ప్రజాక్షేత్రంలో హీరోలా జననీరాజనాలు అందుకుంటున్న జనాకర్షణ కలిగిన జగన్‌పై భౌతిక దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం. ఇది ప్రతిపక్ష పార్టీల పిరికిపందల చర్య. ఎన్నికల రణక్షేత్రంలో జగనన్నను ఢీకొట్టి గెలిచే సత్తా పెంచుకోవాలి గానీ ఈతరహా భౌతికదాడులు తగదు.

– నర్తు రామారావు, ఎమ్మెల్సీ.

ప్రజలే బుద్ధి చెబుతారు



ముఖ్యమంత్రి జగన్‌కు ప్రజల్లో వస్తున్న ఆదరణ చూడలేక దాడులకు పాల్పడడం తగదు. రాష్ట్రంలో భయాందోళన వాతావారణం సృష్టించడానికి కొంతమంది కుట్ర పన్నుతున్నారు. వీరికి ప్రజలే బుద్ధి చెబుతారు.

– పిలక రవికుమార్‌రెడ్డి,
పీఏసీఎస్ డైరెక్టర్, సంతబబొమ్మా

చంద్రబాబు అండ్ కో బాధ్యత వహించాలి



చంద్రబాబు, లోకేష్, పవన్‌కల్యాణ్ వారి ప్రసంగాలలో టీడీపీ శ్రేణులను రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేస్తున్నారు. ఎన్ని కేసులు ఉంటే టీడీపీలో అంత ప్రాధాన్యత కల్పిస్తామంటూ లోకేష్ ఎర్రబుక్ చూపించి అల్లరి మూకలను రెచ్చగొట్టి శాంతిభద్రతకు విఘాతం కల్పిస్తున్నారు. జగన్‌పై జరిగిన దాడికి చంద్రబాబు అండ్ కో బాధ్యత వహించాలి. సముద్ర కెరటాలను అరచేతితో అపాలని ప్రయతిన్ంచడం అవివేకం.

– ఉప్పరపల్లి ఉదయ్‌కుమార్, వైఎస్సార్‌సీపీ సాంస్కృతిక విభాగం జిల్లా అధ్యక్షుడు,
వజ్రపుకొత్తూరు

కఠిన చర్యలు తీసుకోవాలి



సీఎం జగన్‌పై దాడికి పాల్పడినవారిపై కఠిన చర్యలు తీసుకోవాలి. ప్రజాస్వామ్యంలో హింసాత్మక ధోరణి తగదు. జగన్‌కు వస్తున్న ప్రజాదరణ చూసి ఓర్వలేక ఇలాంటి పనులు చేస్తున్నారు.

– పాల వసంతరెడ్డి,
జెడ్పీటీసీ, సంతబొమ్మాళి మండలం.